క్లుప్తంగా

రూ. 5వేలు జరిమానా



జరిమానా విధిస్తున్న మున్సిపల్ అధికారులు

సూర్యాపేట : అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున పట్టణంలోని శ్రీ గ్రాండ్ హోటల్‌లో మాంసాహారం వండినట్లు తెలిసి మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి ఆదేశాల ఆ హోటల్ యాజమాన్యానికి మున్సిపల్ సిబ్బంది రూ. 5వేల జరిమానా విధించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బండ జనార్దన్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సురేష్, యాదగిరి పాల్గొన్నారు.

సూర్యాపేటలో నీటి సరఫరాకు అంతరాయం

సూర్యాపేట : మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ దురాజ్‌పల్లి వద్ద డ్యామేజ్ అయినందున మరమ్మతు పనుల దృష్ట్యా రెండు రోజుల పాటు పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి మంగళవారం తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

తుంగతుర్తి : నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రారంభించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవానికి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఉన్నత లక్ష్యాలను సాధించాలి

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేలా కష్టపడాలని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల మాదాపూర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డీన్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణ కలిగి ఉన్నట్లయితే భవిష్యత్ అంతా ఉన్నతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు శ్రీనివాస్, కోటేశ్వర్‌రావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాల ఆలయ సందర్శన



ఆలయాన్ని పరిశీలిస్తున్న నాయకులు

అర్వపల్లి : కొమ్మాలలోని వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి సేవకు వినియోగించే ఊరేగింపు వాహనాలు చోరీకి గురికావడంతో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం ఆలయాన్ని సందర్శించారు. చోరీ ఎలా జరిగిందనే విషయమై ఆలయ పూజారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, గంగదెరి శ్రీనివాస్, కుంట్ల గోవర్ధన్ రెడ్డి, కుక్కడపు సైదులు, రాచకొండ వీరభద్రం, శిగ రంజిత్, మెతుకు విజయ్‌రెడ్డి, వెంకటయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వట్టె రేణుకకు సన్మానం



రేణుకను సన్మానిస్తున్న బీఎస్పీ నాయకులు

నాగారం : ఇటీవల బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ)లో చేరిన వట్టె రేణుకను నాగారం మండల బీఎస్పీ నాయకులు మంగళవారం సూర్యాపేటలో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా సీనియర్ నాయకుడు అందే సంజీవ్, నియోజకవర్గ నాయకుడు దాసరి శ్రావణ్, ఎర్ర యాకూబ్, బోడ బాలు, దారం నాగరాజు, తీగల వంశీ, నాతి మహేష్, చుక్క సురేష్ పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర చట్టం ఏర్పాటు చేయాలి

నూతనకల్ : రైతుల పంటలకు మద్దతు ధర లభించే విధంగా చట్టాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్‌రెడ్డి కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా మంగళవారం ఐకేఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బత్తుల సోమయ్య, గజ్జెల కృష్ణారెడ్డి, తొట్ల అన్వేష్, భోనగిరి శ్రీకాంత్, పంతం వెంకన్న, బద్ధం సుధీర్‌రెడ్డి, కూసు వెంకన్న పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

గ్రామాల స్వచ్ఛతే లక్ష్యంగా...

- స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు
- శ్రమదానంలో పాల్గొన్న వందలమంది

పెన్‌పహాడ్ : గ్రామాల స్వచ్ఛతే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవం పేరిట కార్యక్రమాలు కొనసాగించారు. కలెక్టర్ ఆదేశాలతో ఈ కార్యక్రమాలను సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభించగా అక్టోబర్ 2తో ముగిశాయి. మండలంలో మొత్తం 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో ఒక్కో పంచాయతీలో 100మందితో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై యువత, మహిళా సంఘాలతో చర్చావేదికలు నిర్వహించి అవగాహన కల్పించారు. విద్యార్థులతో మానవహారం, ప్రతిజ్ఞ, ర్యాలీలు చేపట్టారు. స్వచ్ఛతా మిత్రులను గుర్తించి వారికి సన్మానాలు చేశారు. అలాగే చెత్త నుంచి వస్తువులను వేరు చేయడం, వ్యర్థాల నిర్వహణ, పంచాయతీ ఆస్తుల మరమ్మతు, పెయింటింగ్‌తో అలంకరణ, డంపింగ్ యార్డులు, ఇంకుడుగుంతల నిర్వహణ, పంచాయతీ స్థాయిలో విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్, ఉపన్యాస, వ్యాసరచన, యువతకు చిత్రలేఖనం, క్విజ్, పాటలు, క్రీడా పోటీలు, మహిళలకు రంగోలి తదితర పోటీలు నిర్వహించారు.



అనంతారంలో శ్రమదానంతో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు..

గ్రామాల్లో నిలిచి ఉన్న మురుగునీటిని స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా తొలగించారు. డ్రెయినేజీలు శుభ్రం చేయించారు. ఈగలు, దోమలు లేకుండా చర్యలు తీసుకున్నారు. స్వచ్ఛ కుటుంబాలు, పౌరులు, సంస్థలను గుర్తించి వారిని సన్మానించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో శ్రమదానం చేశారు. స్వచ్ఛతా కార్యక్రమాలపై కళాజాతా ద్వారా ప్రజలకు వివరించారు.

పకడ్బందీగా స్వచ్ఛతా కార్యక్రమాలు



గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాం. కలెక్టర్ ఆదేశాలతో ప్రతిరోజు కార్యక్రమాలు చేపట్టాము. గ్రామాలను స్వచ్ఛతగా తీర్చిదిద్దడంతో పాటు అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాం.

– శ్రీనివాస్, ఎంపీడీఓ

ఆత్మీయ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఈ నెల 4న గౌడ జన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సోమన్నగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గౌడ కులస్తులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గౌడ జనులకు 3 ఎమ్మెల్యే, 1 ఎమ్మెల్సీ, ఎంపీ, రాజ్యసభ సీట్లు కేటాయించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించే గీత కార్మికులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాలన్నారు. మద్యం షాపుల్లో గౌడ సొసైటీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గునగంటి భిక్షంగౌడ్, ప్రవీణ్, మధు, రవి, బట్టిపెల్లి వెంకన్న, బొల్లికొండ భిక్షం, జలగం లక్ష్మయ్య, అబ్బగాని మల్లయ్య, గునగంటి శ్రీను, బుడిగె వెంకన్న, గుండ్ల లింగయ్య, చిత్తలూరి లక్ష్మయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : గౌడ జన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేటలో నిర్వహించే ఆత్మయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాజకీయ పార్టీలు గౌడ జనులకు సముచిత స్థానం కల్పించి జనాభా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు.

రైతుల మృతికి నిరసనగా బ్లాక్ డే



నిరసన తెలుపుతున్న నాయకులు

దురాజ్‌పల్లి : సమస్యలు పరిష్కరించాలని 2021లో లకింపురి ఖేరిలో నిరసన తెలుపుతున్న రైతులపై మంత్రి అజయ్‌కుమార్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా తన కాన్వాయ్‌తో దాడి చేసి ఐదుగురి మృతికి కారణమైన ఘటన నేపథ్యంలో మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. కేంద్ర సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కన్వీనర్లు మందారి డేవిడ్ కుమార్, దండ వెంకటరెడ్డి, దొడ్డ వెంకటయ్య, మట్టిపల్లి సైదులు, బుద్ధ సత్యనారాయణ, పేర్ల నాగయ్య, చామకూరి నరసయ్య, బొడ్డు శంకర్, నల్లెడ మాధవరెడ్డి, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు ములకలపల్లి రాములు, మురగుండ్ల లక్ష్మయ్య, పోలేబోయిన కిరణ్, కొలిశెట్టి యాదగిరిరావు, బూర వెంకటేశ్వర్లు, కారింగుల వెంకన్న, నిమ్మల ప్రభాకర్, కొప్పుల రజిత, శ్యామల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జగదీష్ రెడ్డికి హ్యాట్రిక్ విజయం ఖాయం



మాట్లాడుతున్న వై.వెంకటేశ్వర్లు

సూర్యాపేట : మంత్రి జగదీష్ రెడ్డికి సూర్యాపేట శాసనసభ్యుడిగా హ్యాట్రిక్ విజయం ఖాయమని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో తిరుగులేని శక్తిగా ఉన్న బీఆర్‌ఎస్‌కు సూర్యాపేటలో కేటీఆర్ సభ కొండంత భరోసాను ఇచ్చిందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుండడంతో అన్ని వర్గాల ప్రజానీకం బీఆర్‌ఎస్ వైపు మొగ్గుచూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులుగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న గౌడ సంఘం నాయకులు

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 5న చేపట్టే బహుజన నేత సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని గౌడ సంఘం నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలుగౌడ్ కోరారు. మంగళవారం వెంపటి, గొట్టిపర్తి, తూర్పుగూడెం, గానుగుబండ గ్రామాల్లోని గౌడ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లే రవికుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీవైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ అబ్బగాని పద్మసత్యనారాయణ, యాదగిరిగౌడ్, లచ్చమ్మ పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన



తిరుమలగిరి : వెలిశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు



మద్దిరాల : చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలలో..

తిరుమలగిరి : వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ నాయకులు సీహెచ్ సోమయ్య మాట్లాడారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లతో కూడిన బదిలీలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐఆర్‌ను సరిచేయాలని అన్నారు. పెండింగ్ డీఏ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌ఎన్.చార్యులు, శ్రావణ్‌కుమార్, నగేష్, ఉపేందర్, సంతోష్, రామాంజనేయులు, దస్తగిరి, సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా కేవలం 5శాతం మధ్యంతర భృతి ప్రకటించడాన్ని యూఎస్‌పీసీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. పెండింగ్ డీఏలను, బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్‌చేస్తూ చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు హఫ్రున్, ఉపేందర్‌రెడ్డి, యాకయ్య, సాల్మన్, ప్రదీప్‌కుమార్, అవిలయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘాలతో చర్చించాలి

ఆత్మకూర్ (ఎస్) : తెలంగాణ ప్రభుత్వం పే రివిజన్ కమిషన్ ప్రకటించడం సంతోషదాయకమని, అయితే ఐఆర్ విషయంలో ఉద్యోగులు అసంతృప్తితో ఉన్నందున వెంటనే ఉద్యోగ సంఘాలతో చర్చించి తగిన న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరుణాకర్‌రెడ్డి, చిలక రమేష్‌లు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఉద్యోగులకు ఆశాభంగం కలగకుండా గత పీఆర్సీ బకాయిలను, రెండు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ట్రెజరీ కార్యాలయాల్లో ఆమోదం పొందిన పెండింగ్ బిల్లులను ఎన్నికల షెడ్యూల్‌కు ముందే క్లియర్ చేయాలని పేర్కొన్నారు.

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదలకు సిద్ధమా..

భానుపురి : సూర్యాపేట నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగినట్లు ప్రచారం చేసుకుంటున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శ్వేతపత్రం విడుదలకు సిద్ధమా అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి సవాల్ చేశారు. ప్రభుత్వ పథకాలను కేవలం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులకే ఇచ్చుకుంటున్నారని, లేదంటే కమీషన్ తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలపై విమర్శలు చేసే స్థాయి ఎవరికీ లేదన్నారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో గెలిచిన మంత్రి జగదీష్‌రెడ్డికి ఈ సారి డిపాజిట్ కూడా రాదని విమర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని, రాజ్యాంగ వ్యవస్థలను దిగజార్చి లాభం పొందుతున్నారన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానికుడినే గెలిపించాలి



మాట్లాడుతున్న మందుల సామేలు

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానికుడినే గెలిపించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మందుల సామేలు అన్నారు. మంగళవారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో మాదిగలు ఎక్కువ మంది ఉన్నందున మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తినే ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. 14ఏళ్ల తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో తాను ముందుండి పోరాడానని చెప్పారు. దళితుడినైన తాను బీఆర్‌ఎస్‌లో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అవుతాననే భయంతోనే జగదీష్ రెడ్డి సీఎం కేసీఆర్‌కు తనపై తప్పుడు సమాచారం ఇచ్చి మోసం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు తప్పనిసరిగా అమలవుతాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చొరవ కారణంగానే ఈ ప్రాంతానికి గోదావరి జలాలు వచ్చాయని గుర్తు చేశారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, దాసరి సోమయ్య, దిర్శనపు యాదయ్య, నల్లగుంట్ల శ్రీనివాస్, కదం శ్రీను, గంట జయంత్, ఎస్‌కె. అమీనుద్దీన్, కుంభం సత్తయ్య, బి.ఉపేందర్, కుంభం మధు, గంట యాదగిరి, నవీన్, నరేష్, అవిలేను, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న కార్మికులు

పెన్‌పహాడ్ : పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, గుర్తింపు కార్డులు అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. అనంతరం ఎమ్మార్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ నకిరేకంటి రవిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అమ్మని, సరస్వతి, శ్రావణి, ధనలక్ష్మి, వెంకటమ్మ, రంగమ్మ, గోవిందమ్మ, సాయమ్మ, భద్రమ్మ, సైదమ్మ, సీతమ్మ, రోశమ్మ, నాగమ్మ, మానస, లక్ష్మమ్మ, మాధవి పాల్గొన్నారు.

5న జీపీ కార్మికుల సమస్యలపై ధర్నా



మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

దురాజ్‌పల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 5న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు తరలిరావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు 34 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కానీ ఇంతవరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. ఈ సమావేశంలో ధనియాకుల శ్రీనివాస్, చిట్యాల రవిచంద్ర, మామిడి వెంకన్న, రణపంగి వెంకన్న, నగేష్, రాములు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



అక్కలదేవిగూడెం గ్రామ చెరువులో చేప పిల్లలను వదులుతున్న అధికారులు

చివ్వెంల : మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్ అన్నారు. మంగళవారం అక్కలదేవిగూడెం గ్రామంలో ఆ శాఖ ఆధ్వర్యంలో చెరువులో చేప పిల్లలను వదిలారు. అనంతరం వారు మాట్లాడుతూ జల సంపదను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చెరువులో 1.30 లక్షల చేపపిల్లలను వదిలినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు మల్లికార్జున్, సాయిబాబా, సుమలత, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి, సర్పంచ్ పుట్ట గుర్వేందర్, మత్స్యకారులు సంఘం జిల్లా అధ్యక్షుడు బైరెబోయిన శ్రీనివాస్, ఆకుల రాజేష్, మండల మధు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో పేర్లను సరిచూసుకోవాలి



ఓటర్ జాబితాను పరిశీలిస్తున్న తహసీల్దార్

తిరుమలగిరి : ఓటర్ల జాబితాలో ప్రతి ఒక్కరూ తమ పేరును సరి చూసుకోవాలని తిరుమలగిరి తహసీల్దార్ రమణారెడ్డి కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా కంపచెట్ల తొలగింపు



జేసీబీతో కంపచెట్ల తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని కోమటిపల్లిలో చౌటచెరువుకట్టపై దట్టంగా కంపచెట్లు అల్లుకొని రాకపోకలకు రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం స్వచ్ఛందంగా జేసీబీని ఏర్పాటు చేసి కంప చెట్ల తొలగింపు పనులు ప్రారంభించారు. అలాగే కట్ట మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మంగదుడ్ల లింగయ్య, నున్న యాదగిరి, కొమ్మాల ఎంపీటీసీ బిక్కు నాయక్, లునావత్ రవీందర్‌నాయక్, సంజీవ నాయక్, మాంద్ర వెంకన్న, తొడుసు వీరమల్లు, లింగయ్య, సయ్యద్, రాములు, పరమేష్, నున్న సురేష్, నున్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో క్రీడలకు ప్రాధాన్యం



క్రీడా సామగ్రిని అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

సూర్యాపేట రూరల్ : తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పాలనలో క్రీడాకారులకు, క్రీడలకు అధిక ప్రాధాన్యం లభిస్తోందని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు క్రీడా సామగ్రిని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీషతో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ పరాంకుశరావు, నాయకులు ఈదుల యాదగిరి, గోగిరెడ్డి వెంకట్‌రెడ్డి, రమేష్, పరమేష్ పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం అర్వపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, ఎంపీడీఓ కతురోజు ఉమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులు

తుంగతుర్తి : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలని అలాయ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, పాప్ సింగర్ స్మిత అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో అలాయ్, హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను అందించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా నుంచి తుంగతుర్తి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులకు ట్యాబ్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో సినీహీరోలు నాని, అడవిశేషు, ఉపాధ్యాయుడు హరికిషన్, హరివిల్లు ఫౌండేషన్ సభ్యులు మురారి, హరీశ్, అగ్నిహోత్ర పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు



కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న సీఐ, ఎస్‌ఐ

నూతనకల్ : అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు ప్రజల్లో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని తుంగతుర్తి సీఐ బ్రహ్మమురారి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న వి. కృష్ణారెడ్డి మంగళవారం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం కృష్ణారెడ్డిని పోలీసు సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ నరేష్, ఏఎస్‌ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, తిరపతయ్య, మల్సూర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.20లక్షలతో పనులు

అర్వపల్లి : రామన్నగూడెంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలో ప్రస్తుతం అద్దె భవనంలో పంచాయతీ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. అయితే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.20లక్షలు మంజూరు కాగా మొన్నటి వరకు స్థల సమస్య ఏర్పడింది. ఇటీవల గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం మోర ఆనంద 3గుంటల స్థలాన్ని గ్రామపంచాయతీ భవనం కోసం విరాళంగా ఇచ్చారు. దీంతో గ్రామ పంచాయతీ వారు వెంటనే పనులు ప్రారంభించారు. త్వరలో పంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని సర్పంచ్ రమావత్ పీరమ్మ తెలిపారు.

తిరుమలగిరి నుంచి బస్సు సర్వీసులు



తిరుమలగిరిలో బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న తొర్రూర్ డిపో మేనేజర్ ప్రమీల

తిరుమలగిరి : తిరుమలగిరి నుంచి దేవరుప్పుల, నెల్లుట్ల నుంచి బైపాస్ మీదుగా ఉప్పల్ వరకు తొర్రూర్ డిపో సూపర్ డీలక్స్ లగ్జరీ బస్సులను నడుపుతున్నట్లు తొర్రూరు డిపో మేనేజర్ కె.ప్రమీల మంగళవారం తెలిపారు. తిరుమలగిరిలో ఆమె బస్సు సర్వీస్‌లను ప్రారంభించి మాట్లాడారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీఐ రజితారెడ్డి, ఏడీసీలు ఆర్‌ఎస్ కుమార్, జె.యాదగిరి, ఎస్.శ్రీనివాస్, చల్లా యాకూబ్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తుంగతుర్తి మండల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షుడిగా యాదగిరి

తుంగతుర్తి : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తుంగతుర్తి మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షుడిగా పూసపల్లి యాదగిరి, గౌరవ అధ్యక్షుడిగా శంకరమంచి రవీందర్‌శర్మ, ప్రధాన కార్యదర్శిగా కోదాటి విక్రంరావులతో పాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వడ్లకొండ శ్రీనివాస్, తాళ్లపల్లి సోమన్న, రాజేంద్రప్రసాద్, వర్రెల్లి వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సూర్యాపేట రూరల్ : ఉమ్మడి జిల్లా స్థాయిలో భువనగిరిలోని జూనియర్ కాలేజీలో మంగళవారం నిర్వహించిన అండర్ 17 ఖోఖో పోటీల్లో సూర్యాపేట జిల్లా బాలెంల జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని పి. సౌమ్య రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు సూర్యాపేట జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ అజామ్ బాబా తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుకు ప్రధానోపాధ్యాయుడు జిల్లా ప్రసాద్, ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : రామన్నగూడెం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు మర్రి వీరస్వామి ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, కూర శంకర్, వేముల సత్తయ్య, నాగరాజు, మోహన్, ప్రసాద్, వేల్పుల బంగారురాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.